18 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

బుధవారం 26 మార్చి 2025 : పేజీలు 8


# ఆర్ఎంపీలే.. స్పెషలిస్టులు

## చోద్యంచూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



- ఆర్ఎంపీ, పీఎంపీలపై కొరవడిన పర్యవేక్షణ
- డాక్టర్లుగా కొనసాగుతూ ఇష్టానుసారంగా నర్సింగ్ హెూంల నిర్వహణ
- సందుకొకటి.. గొందికొక ఆసుపత్రి
- అబార్షన్‌లు.. సర్జరీలు చేస్తున్న వైనం
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు
- మెడికల్ చట్టాల ఉల్లంఘనల కింద క్రిమినల్ కేసులు శూన్యం

కడప బ్యూరో - మేజర్ న్యూస్

కడప జిల్లాలో ఆర్ఎంపీలే సూపర్ స్పెషలిస్టు డాక్టర్లలా వ్యవహరిస్తున్నారు. ప్రాథమిక వైద్యం మొదలు సర్జరీల వరకు అన్ని చేసేస్తున్నారు. దర్జాగా డాక్టర్ అని డిగ్రీలు తగిలించుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గ్రామ, మండలస్థాయిలో ఆసుపత్రులను, నర్సింగ్ హెూంలను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల జిల్లా అధికారులు నిర్వహించిన తనిఖీల్లో అనేక అసక్తికర విషయాలు వెలుగు చూశాయి. మహిళలకు అబార్షన్‌లు, సర్జరీలు చేయడం కనిపించింది. ఎటువంటి అనుమతులు లేకుండానే నిబంధనలు తుంగలో తొక్కి బెడ్లు, మంచాలతో నర్సింగ్ హెూంలు ఏర్పాటు చేశారు. అయితే వైద్యశాఖాధికారులు తీసు కున్న చర్యలు నామమాత్రమే కావడంతో జిల్లా వ్యాప్తం గా ఆర్ఎంపీల క్లీనిక్‌లు యథావిధిగా కొనసాగుతున్నాయి.

మిగతా 3లో

# జిల్లా అభివృద్ధిపై.. దిశానిర్దేశం



- విజయవాడలో రెండు రోజుల పాటు కలెక్టర్ల సదస్సు
- హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీదర్ చెరుకూరి
- 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పని చేయాలని సీఎం సూచన
- ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ
- జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు

కడప బ్యూరో - మేజర్ న్యూస్

కడప జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అమలవుతున్న సంక్షేమ పథకాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని

మిగతా 2పేజీలో

# బాడుగ పేరుతో ఘరానా దోపిడి

వార్త 4పేజీలో

# భార్యను కడతేర్చి.. ఆపై ఆత్మహత్య



## అనుమానమేనిండు ప్రాణాలు బలి

## తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిన సంఘటన

**వల్లూరు, మేజర్‌న్యూస్:** ఏదో తెలియని అనుమానం భార్యను కడ తెరిచి భర్త రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వల్లూరు మండలంలో చోటుచేసుకుంది నిండు ప్రాణాలను బలి చేసుకున్నారు. ఈ సంఘటన గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ సంఘటన ఆ గ్రామంలో చర్చనియాంశంగా మారింది అంబవరం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఎర్రగుడిపాడు చెన్నకేశవ (42) భార్య సుజాత(40) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆమె మెడ పై కొడవలితో నరకడంతో

మిగతా 2పేజీలో

# పోలీసుల విస్తృత తనిఖీలు

## విశాఖ, విజయవాడ బస్ సర్వీస్‌లతో పాటు తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీ



కడప క్రైమ్– మేజర్ న్యూస్ : జిల్లాను గంజాయి రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు విశాఖ పట్నం, విజయవాడ నగరాల నుండి కడపకు వచ్చే రైలు, బస్సులు, పార్సెల్ కేంద్రాల్లో మంగళవారం పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా

మిగతా 2పేజీలో

# కడపను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం



- 2 బ్రిడ్జిలు నిర్మించి తీరుతాం
- అవినీతి సొమ్మును రికవరీ చేస్తాం
- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి

2లో

**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కడప నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి పేర్కొన్నారు. మంగళవారం ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. నగరంలోని బుగ్గ వంక పైన లా కాలేజీ, షామీరియా మసీదు వద్ద బ్రిడ్జిలు నిర్మించి తీరుద్దామని తెలిపారు. అధికారం శాశ్వతమని ముని మనవళ్ళు కూర్చుని తిన్న తరగనంత అవినీతి సొమ్మును మేయర్, వైసిపి నాయకులు సంపాదించుకున్నారని చెప్పారు. దోచుకున్న డబ్బును కచ్చితంగా రికవరీ చేస్తామని పేర్కొన్నారు. రాజకీయాల నుంచి

# పోలీసుల విస్తృత తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం విశాఖపట్నం నుండి కడప కు చేరుకున్న తిరుమల ఎక్స్ ప్రెస్ రైలు లో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజి ని అణువణువూ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నగరంలోని బస్సు స్టాండ్, సెవెన్ రోడ్స్ వద్ద ఉన్న ప్రైవేట్ బస్సు ల కార్యాలయాలలో, పార్సెల్ సెంటర్ల గోడౌన్ లలో తెల్లవారుఝామున విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణాకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సెల్ లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, జి.ఆర్.పి ఎస్.ఐ సునీల్ కుమార్ రెడ్డి, ఆర్.పి.ఎఫ్ ఎస్.ఐ నాగభూషణం, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## అయాన్ బజాజ్ షోరూంకు బెస్ట్ సెల్స్ అవార్డు



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో ఉన్న అయాన్ బజాజ్ షోరూంకు బెస్ట్ సెల్స్, బెస్ట్ పర్ఫామెన్స్, బెస్ట్ సర్వీసు అవార్డు వచ్చినట్లు షోరూం యాజమాని డాక్టర్ ఇబ్రహీం తెలిపారు. 2024 సంవత్సరానికి గాను బజాజ్ టువీలర్ సంస్థ అయాన్ బజాజ్ షోరూంకు అందజేసినట్లు చెప్పారు. అలాగే అవార్డుతో పాటు షోరూం యాజమాని డాక్టర్ ఇబ్రహీంకు బజాజ్ టువీలర్ సంస్థ అధినేతలు సత్కరించి బహుమతి, ప్రశంస పత్రాన్ని అందజేశారు. అయాన్ బజాజ్ షోరూం కాలానుగుణంగా ప్రజల ఆదరణ పొందుతున్నడంతో బెస్ట్ అవార్డు వచ్చిందని తెలిపారు. బజాజ్ టువీలర్ ఇంజన్ పరంగా, మైలేజ్ పరంగా, మాడల్ పరంగా ప్రతి ఒక్కరిని ఆకట్టుకొంది అన్నారు. మా షోరూంకు బెస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు వచ్చిన శుభ సంధర్భంగా అయాన్ బజాజ్ షోరూంలో ఏ బజాజ్ వాహనం కొనుగోలు చేసిన అలాంటి వాహన ప్రేమికులకు 6 సంవత్సరాల వారంటీ, 10 సర్వీసులు, ఎక్స్ ట్రా ఫిట్టింగ్స్‌తో పాటుగా ఫైనాన్సులో కొనుగోలు చేసేవారికి డౌన్ పేమెంట్ లో ఇంట్రెస్ట్ తో వాహనాలను డెలివరీ చేయిస్తామని తెలిపారు.

## జిల్లా అభివృద్ధిపై సీఎం దిశానిర్ద్దేశం

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. 15 శాతం వృద్ధిరేటు సాధన లక్ష్యంగా రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ అధికారులు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు కలెక్టర్ల సదస్సు సచివాలయంలో మంగళవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. మొదట సీఎం బాబు జిల్లా కలెక్టర్లను పేరుపేరునా పలకరించారు. అనంతరం ఈ సదస్సును ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని, జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకం చేపట్టనున్నట్లు సీఎం ముఖ్యమంత్రి ప్రకటించారు. గతంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఈ మేరకు కేబినెట్ లోనూ తీర్మానం చేసింది. మెగా డీఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యా శాఖ పరిధిలో 13,661 పోస్టులు, ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో 439, బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 170, ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో 2024 ఖాళీలు ఉన్నాయి. అలాగే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ పరిధిలో 49, బాల నేరస్తులకు విద్యా బోధన కోసం 15 టీచర్ పోస్టులు ఉండనున్నాయి. మరోవైపు సంక్షేమ పథకాల అమలు విషయంలో అంతిమ లబ్ధిదారు వరకూ ఫలాలు చేరాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. అయోమయంలో పెట్టిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టామని చెప్పారు. అమరావతిని 2027లోగా పూర్తి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ లాంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని పేర్కొన్నారు. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలని సీఎం అన్నారు. కాగా రెండవ రోజు బుధవారం జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ లక్ష్యాలపై సీఎం సమగ్రంగా చర్చించే అవకాశం వుంది.

## 109 మందికి వికలత్వ వైద్య పరీక్షలు

### ఎంపీడీవో రమణారెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలో వివిధ రకాల వికలత్వ పింఛన్ పొందుతున్న 109 మంది పింఛన్ దారు లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 17 పంచా యతీలకు చెందిన వివిధ రకాల వికలత్వ పింఛన్ పొందుతున్న లబ్ధిదారులకు ఇప్పటికే నోటీసులు అందజేశామ న్నారు. వారంతా రేపటి నుంచి ఉదయము, సాయంత్రం వారికి నిర్దేశించిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అందుకు వారు తప్పక హాజరుకావాలని సూచించారు. అనంతరం వాటిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

# ఆర్ఎంపీలే.. సూపర్ స్పెషలిస్ట్..

(మొదటిపేజీ తరువాయి)

అర్హులైన వైద్య ఆరోగ్య నిపుణులతోనే ప్రజలకు వైద్యం అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను ఆదేశించింది. ఏపీ వైద్యారోగ్య వ్యవస్థలో నకిలీలు పడ్డారని, ప్రజా ఆరోగ్యాన్ని హరించి వేస్తున్నారని కనీస విద్యార్హత లేకపోయినా ఆర్ఎంపీ, పీఎంపీలము అంటూ నకిలీలు వైద్యం అందిస్తుండగా, ఫార్మసీ చదవకపోయినా మేమే ఫార్మసిస్టులం అంటూ మెడికల్ షాపుల ఓనరర్లే నకిలీ ఫార్మసిస్టుల అవతారం ఎత్తి ప్రజలకు మందులు జారీ చేస్తున్నారని వైద్యరంగ నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. నర్సింగ్ లో కనీస విద్యార్హత లేకపోయినా ప్రైవేట్ ఆసుపత్రులలో కొంతమంది వ్యక్తులు నకిలీ నర్సుల అవతారం ఎత్తారని, రాష్ట్రంలో ప్రజా ఆరోగ్య భద్రత లోపించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెడికల్, ఫార్మసీ, డ్రగ్స్ చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత కలిగి ఉన్న అధికారులు మామూళ్ల మత్తులో చూసి చూడనట్లుగా నకిలీ వ్యక్తులను వదిలేస్తున్నారనే ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కడప జిల్లాలో కూడా ఈ నకిలీల జోరు అధికంగానే ఉంది. పుట్టగోడుగుల్లా ఆసుపత్రులు, నర్సింగ్‌హోంలు ఏర్పాటు చేసి వైద్యం పేరుతో ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారు. జిల్లాలోని కడప, కమలాపురం, మైదుకూరు, బద్వేల్, పులివెందుల, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ఇలా ఏ నియోజక వర్గంలో చూసినా ఆర్ఎంపీల హవా స్పష్టంగా కనిపిస్తుంటుంది. మండల కేంద్రాలు, పంచాయితీ కేంద్రాల్లో సైతం పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి అసుపత్రులను నడిపిస్తున్నారు. ఆర్ఎంపీలు ప్రభుత్వ సూచనల మేరకు తప్పనిసరిగా నిర్దేశించిన నియమనిబంధనలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ ఈ హెచ్చరికలన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం దాటడం లేదు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు, పీఎంపీలు వారి పేరు ముందు డాక్టర్ అని రాసుకోకూడదు. కేవలం ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే బోర్డుపై రాసుకోవాల్సి ఉంది. క్లినిక్ లేదా ఆసుపత్రి లేదా నర్సింగ్ హోమ్ అని కూడా పేర్కొనకూడదు. పేరు చివర ఎలాంటి డిగ్రీలు రాసుకోకూడదని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ప్రథమ చికిత్స కేంద్రంలో పడకలు, మంచాలు, ఐ.వి స్టాండ్స్‌తో పాటు ఆసుపత్రికి సంబదించిన పరికరాలు ఉండకూడదు. ఆర్ఎంపీలు రోగులకు ఇంజెక్షన్స్ కూడా చేయకూడదు. ఐ.వి ఫ్లూయిడ్స్ పెట్టకూడదు. ప్రధానంగా గర్భవతుల పరీక్షలు, ప్రసవాలు, అబార్షన్లు వంటివాటి జోలికి వెళ్లకూడదు. మెడికల్ షాప్‌లు నిర్వహించకూడదని, రోగులకు మందులను ప్రిస్క్రిప్షన్ రాయకూడదని వైద్యాధికారులు చెబుతున్నారు. కానీ ఆర్ఎంపీలు ఇవేమి పట్టించుకోవడం లేదు. దర్జాగా మంచాలు, బెడ్లతో క్లీనిక్‌లను నిర్వహిస్తూ సూపర్ స్పెషలిస్టు డాక్టర్లలా చెలామణి అవుతున్నారు. గర్భిణీలకు అబార్షన్‌లు, ప్రసవాలు, సర్జరీలు చేసేస్తున్నారు. రోగికి ఏదైనా ప్రమాదం అని తెలిసిన సమయంలో పట్టణ ప్రాంతాల్లోని ఏదోక డాక్టర్‌కు సిఫార్సు చేసి చేతులు దులుపుకుంటున్నారు. వీరిపై అజమాయిషీ లేదు. జిల్లాలోని ఏ సంధు.. గొంధు చూసిన డాక్టర్ల పేర్లతో క్లీనిక్‌లు కనిపిస్తుంటాయి. వీటికి అడ్డు లేదు. జిల్లా అధికారుల తనిఖీలు అసలే ఉండవు. ఉన్నత స్థాయిలో ఒత్తిడితోనో.. పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందితేనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గడప దాటుతున్నారు. తనిఖీలు నిర్వహించి ఒకటి అరా ఆసుపత్రులను సీజ్ చేస్తున్నారు. అంతకు మించి ఆర్ఎంపీ డాక్టర్లపై జిల్లా అధికారులకు అజమాయిషీ లేదు. నకిలీ వైద్యులపై మెడికల్ చట్టాల ఉల్లంఘనల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలనే ఆలోచనే అధికారులకు లేదు. ఫలితంగా నకిలీ వైద్యులు రెచ్చిపోతున్నారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

**నో ఫార్మసీ విద్యార్హత సర్టిఫికెట్..**

అదేవిధంగా మందులపై కనీస అవగాహన, కనీస ఫార్మసీ విద్యార్హత లేకపోయినా ప్రజలకు విచ్చలవిడిగా మందుల అమ్మకాలు చేస్తున్న నకిలీ వ్యక్తులపై ఫార్మసీ, డ్రగ్స్ చట్టాల ఉల్లంఘనలతో పాటు, ఫార్మసిస్టులము అని ప్రజలను నమ్మిస్తున్న వీరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే సూచించింది.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు మండలాల వారీగా ఫార్మసీ చట్టంలోని సెక్షన్ 42(3) కింద ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ నియమించాలని రాష్ట్ర ఉన్నతా ధికారులు ఆదేశించారు. ఈ కమిటీలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి, స్థానిక ఔషధ తనిఖీ అధికారి, మండల రెవెన్యూ ఆఫీసర్, స్థానిక పోలీ స్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్, వీఆర్వో, విలేజ్ సెక్రటరీ లను సభ్యులుగా చేర్చి ఫార్మసీ చట్టంలోని సెక్షన్ 42ను అమలు చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. కానీ ఈ చట్టాన్ని అమలు చేయ డంలో దశాబ్దాల కాలంగా జిల్లా స్థాయి అధికారులు విఫలమవుతూనే ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యఆరోగ్య శాఖ మేలుకోవాలని, ప్రజా ఆరోగ్యానికి హాటిష్ట భద్రత కల్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది. వైద్యరంగ నిపుణులు సైతం ఆదే సూచిస్తున్నారు. ఆదిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# కడపను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)

తప్పుకున్న రికవరీ తప్పదని హెచ్చరించారు. అవినీతి చేసిన వారికి శిక్ష తప్పదని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కడప సమస్యలతో పాటు రాష్ట్ర సమస్యలను ప్రస్తావించానని తెలిపారు. మాదక ద్రవ్యాల వల్ల యువత చెడు మార్గాలపై వెళుతున్నారని దీనిని అరికట్టాలని కోరినట్లు చెప్పారు. కలెక్టర్, ఎస్పీ, డీజీపీ ని కూడా ఈ విషయంలో కలిశానని పేర్కొన్నారు. పెయిన్ కిల్లర్స్ వాడడం వల్ల మత్తుకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఈగల్ టీం ఏర్పాటు చేసి మెడికల్ షాపులపై దాడి చేయించారని చెప్పారు. అవినీతి ద్వారా డబ్బు సంపాదించాలనే ఆలోచన తప్పని హెచ్చరించారు. యువతకు మంచి భవిష్యత్తు ఇస్తే రాష్ట్రము బాగుపడుతుందని పేర్కొన్నారు. మెకానిక్ వృత్తి చేసుకునే వారికి కార్మిక శాఖ గుర్తింపు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై అసెంబ్లీలో మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. స్పందించిన ఆయన అధికారులను పంపించి నివేదిక తెప్పించుకున్నారని చెప్పారు. 2014 ముందు ఆర్టీసీలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెయ్యిలోపే పెన్షన్ వస్తుందని వీరికి రేషన్ కార్డులు లేని కారణంగా ప్రభుత్వ పథకాలు వర్తించవని తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. వీధి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. కడప హోమియోపతి కాలేజీలో ఖాళీలను పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రిని కోరినట్లు చెప్పారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి, వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. టిడ్కో ఇల్లు పూర్తయి లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని, వైసిపి ప్రభుత్వం రాగానే డ్రైనేజీ నీటి, కనెక్షన్ ఇవ్వక మూలన పడేసిందని విమర్శించారు. పి-4 పాలసీ, వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రజలు వాడుకోవాలని కోరారు. కొత్త విద్యా విధానం రాబోతుందని, దీనిపై మంత్రి లోకేష్ ఎమ్మెల్యేలతో దాదాపు నాలుగు గంటలు సమావేశమయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పోటీ పరీక్షలు రాసే స్థాయికి వెళ్లాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. విద్యార్థులకు టాబులు తీసేసి... కంప్యూటర్ ల్యాబ్ ల సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, యూనిఫాము ఇవ్వాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్తను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో ఏపీని దేశంలో మొదటి స్థానంలో ఉంచాలని ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుస్తామని చెప్పారు. 22 డ్రైన్స్ పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. పనుల పురోగతి ఫైల్స్ సీఎం ఓలో ఎక్కడ ఉందో కూడా తెలుసుకుంటూ ఉన్నావని తెలిపారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మద్దతుతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు రెడ్డయ్య, బాలకృష్ణారెడ్డి, రాంప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

# భార్యను కడతేర్చి.. ఆపై ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఆమె అక్కడికక్కడే మృతి చెందింది ఆ తర్వాత చెన్నకేశవ గ్రామ సమీపంలోని రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టాలపై తల మొండెం వేరువేరుగా పడిపోయాయి ఈ సంఘట నపై రైల్వే పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు కమలాపురం సిఐ రోషన్ అంబవరం గ్రామం ఎస్సీ కాలనీలో సంఘటన స్థలాన్ని సుజాత మృతదేహాన్ని పరిశీలించారు చుట్టుపక్కల వారిని సిఐ వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సంఘటనపై వల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు భార్యా భర్త ఇరువురి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# బద్వేలు, రాజంపేట, సబ్ జైలుల లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విజిట్



కడప, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్‌కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప జి శ్రీదేవి వారి సూచనల మేరకు మంగళవారం గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాజంపేట, బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను విజిట్ చేయడం జరిగినది. ఈ విజిట్‌లో రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్‌జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సమితిని, బద్వేలు మండల న్యాయ సేవా సమితిని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట, బద్వేల్ సబ్ జైలుల సూపరింటెండ్‌ట్లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం చేసేందుకు కృషి

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



వేంపల్లి, మేజర్ న్యూస్: వేంపల్లె పట్టణంలో మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు కడప రోడ్డులోని బెంగళూరు బేకరీలో అగ్ని ప్రమాదం జరిగింది ఈ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే వేంపల్లి మండల అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఆర్పివేసి భారీ నష్టం జరగకుండా చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ బేకరీ యజమాని సంతోష్ కుమార్ ను ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పులి వెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవికి వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డికి ఈ అగ్ని ప్రమాదం గురించి తెలియజేశారు వారు ఎలా జరిగింది ఎంతవరకు నష్టం జరిగిందని వివరాల అడిగి తెలుసుకున్నారు. దాదాపు నాలుగు నుంచి ఐదు లక్షల నష్టం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదం నష్టపోయిన సంతోష్ కుమార్‌కు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం ద్వారా ఈ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టానికి ఆర్థిక సాయం జరిగేలా చూస్తామని దాసరి రవిశంకర్ అన్నారు.

## గురుకులం సెంటర్లో జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష తేదీ మార్పు



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష తేదీ మారింది. ముందుగా ఏప్రిల్ 6న జరగాల్సిన ఈ పరీక్ష ఏప్రిల్ 13, 2025న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. సత్యవతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ మేరకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని ఆమె అన్నారు.ఇప్పటికే దరఖాస్తు చేసిన విద్యార్థులు ఈ కొత్త తేదీని గమనించి తమ సన్నద్ధత కొనసాగించాల్సిందిగా ప్రిన్సిపాల్ సత్యవతమ్మ వివరించారు.

# నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడంలో వైకాపా టిడిపి దొందూ దొందే

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడంలో వైకాపా టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగ యువత నిర్వీర్యమైయిందన్నారు. ప్రత్యేక హెూదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని చెప్పి చేతులు పైకెత్తడం జరిగింది. ఖాళీగా వున్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు భర్తీ చేస్తామని చెప్పి చేయలేదు.ప్రతి ఏటా జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని నమ్మించి మోసగించడం జరిగిందన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించ లేదని, స్వయం ఉపాధి పథకాలకు స్వస్తి పలికిందన్నారు. యువ శక్తిని నిర్వీర్యం చేసిందని, అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది టిడిపి కూటమి పాలన సాగుతుందన్నారు. తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీకే 10 నెలలు దాటినా దిక్కు లేదని, నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ.3 వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీలలో చేర్చి 10 నెలలు దాటినా పైసా ఇవ్వలేదన్నారు. 2025 – 26 బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. వెంటనే మెగా డీఎస్సీ కి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నిరుద్యోగ భృతిని ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని వేలూరు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు.

## రైతు విశిష్ట గుర్తింపుకు నమోదు తప్పనిసరి

### తిమ్మాపురంలో పొలం పిలుస్తోంది



ముద్దనూరు మేజర్‌న్యూస్: స్వంత పొలం కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపుకు నమోదు కచ్చితంగా చేయించుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సొంత పొలం కలిగిన ప్రతి రైతు రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.పుట్టిన ప్రతి మనిషికి గుర్తింపుగా ఆధార్ కార్డు ఏవిధంగా అవసరమో, అలాగే సొంత పొలము కలిగిన ప్రతి రైతుకు కూడా విశిష్ట గుర్తింపు సంఖ్య అంతే అవసరం అని అన్నారు.ఇప్పటికే మండల వ్యాప్తంగా 4697 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 48.5%పూర్తి అయింది అన్నారు.గ్రామ రైతులతో సమావేశం నిర్వహించి రైతు రిజిస్ట్రేషన్ గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది రైతులు పాల్గొన్నట్లు వివరించారు.

## ప్రాథమీక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యా ఆరోగ్యశాఖధికారి డాక్టర్ నాగరాజు



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ నాగరాజు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన అరుంధతి నగర్ లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సంక్రామిక వ్యాధులు సర్వేను పరిశీలించారు. పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య కార్యక్రమాన్ని,తల్లి బిడ్డ ఆరోగ్యం కు సంబంధించిన కార్యక్రమాలను ఆయన పరిశీలించారు.అంటువ్యాధులు రాకుండా జాగర్తలు తీసుకోవాలన్నారు.కాన్సర్ నిర్ధారణ కొరకు కడప రిమ్స్ కి సిపారసు చేయాలనీ సూచించారు.ఆయన వెంట పిహెచ్‌సి వైధ్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి, అర్‌బిఎస్‌కె పి.ఓ డాక్టర్ రమేష్, ఏఎంఓ వెంకటరెడ్డి,వైద్య సిబ్బంది ఉన్నారు.

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ మేషాక్ బాబు




కడప క్రైమ్ – మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న ఓ వ్యక్తికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు పోలీస్ కానిస్టేబుల్ మేషాక్ బాబు. వివరాల్లోకెళితే.. కడప నగరం ఎర్రముక్కపల్లికి చెందిన డయాలసిస్ చేయించుకుంటున్న విజయ్ బాబు అనే వ్యక్తికి అత్యవసరంగా ఏబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ రక్తం అత్యవసరమని నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీస్ కళాజాగృతి బృందం కానిస్టేబుల్ మేషాక్ బాబు( పీసీ 1283) వెంటనే స్పందించి రక్తదానం చేసి ప్రాణాపాయం నుండి తప్పించారు. డయాలసిస్ పేషంట్ కుటుంబ సభ్యులు మేషాక్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన మేషాక్ బాబు ను పోలీస్ అధికారులు అభినందించారు.

# అనాథలకు సేవ చేద్దాం...!




కలసపాడు, మేజర్‌న్యూస్ : ఏదిక్కు మొక్కులేని అనాథలు, అభాగ్యులకు చేసిన సేవలు ఆపరమాత్మునికి చేసినట్లేనని "షేర్ ది విజన్" సంస్థ అధ్యక్షుడు పొదిలినారాయణ. కాశినాయన మండల తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్లు పేర్కొన్నారు. కడప జిల్లా కాశినాయన మండలం అమగంపల్లి దగ్గరలోని బాలమ్మ వృద్ధాశ్రమం, హెూలీ ప్యామిలి హెూమ్ నందు ఉన్న అనాథ వృద్ధులకు షేర్ ది విజన్ సంస్థఆధ్వర్యంలో సుమారు రూ. 4లక్షల విలువ చేసే బియ్యం, బ్యాళ్ళు, బట్టలు, చీరలు, దుప్పట్లు, చెప్పులు, స్టీల్ వాటర్ బాటిల్స్,కూలర్స్,ప్యాన్స్,మిక్సీ లు, టవాల్స్,నిత్యావసర వస్తువులు, సబ్బులు వస్తువులు తహశీల్దార్ వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా పొదిలి నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం ప్రాంతంలో కేవలం కొందరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు స్వచ్ఛందంగా సమాజానికి సేవ చేయాల నే దృక్పథంతోనే స్థాపించడం జరిగిందన్నారు. ఎక్కడైతే ఏ దిక్కు, మొక్కు లేని అనాథలు ఉండే వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు, అనాదాశ్రమం, కుష్టు రోగుల కాలనీలలో ఉండే వారి కోసం ఎక్కువగా సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 50కార్యక్రమాలుచేశామని,1000 కుటుంబాలకు మేము సహాయం చేయడం జరిగిందన్నారు. ఇంకా అనాదాశ్రమాలు నడుపుచు నిధులు లేనివారు అడిగిన మేము సహా యం చేస్తున్నామన్నారు. ఇక్కడ పోరుమామిళ్ళలో పుట్టి పెరిగినప్పటికి బిజినెస్ పరంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నప్పటికీ ఇక్కడి హెూలీ ఫ్యామిలీ బాలమ్మ వృద్ధాశ్రమం పేరు విని స్వయంగా వచ్చి చూసి ఈసహాయం చేసేందుకు తన టీమ్ ద్వారా ఈరోజు మీముందుకు వచ్చి అందిస్తున్నామన్నారు. తహశీల్దార్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మా మండలంలో వృద్ధాశ్రమం ఉందని విన్నాను కానీ ఇప్పుడు చూశానని, ఇక్కడ రెవెన్యూ పరంగా ఏ సహాయం కావాల్సి వచ్చిన నేను వెంటనే చేసి అభివృద్ధికి నావంతుగా సహాయం అందిస్తామ న్నారు. నిర్వాహకులు సిస్టర్స్ మాట్లాడుతూ హెూలీ ఫ్యామిలీ బాలమ్మ వృద్ధాశ్రమం లో సుమారు 100 మందికి సేవలు అందుతున్నా యని,దాతలు అందిస్తున్న సహా యం మరువలేనిదన్నారు. ఇక్కడి వృద్ధులకు ఆధార్ కార్డుల ను మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో షేర్ ది సంస్థ టీమ్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి

### ఎంపీడీవో రమణారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రోజు రోజుకు ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి సచివాలయం పరిధిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో రమణారెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ మేరకు ఆయా సచివాలయాల పంచాయతీ కార్యదర్శిలతో గూగుల్ మెట్ నిర్వహించారు . ఉన్నతాధికారులు ఇప్పటికే తమకు సమావేశం నిర్వహించి ఎండల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలను సూచించారని పేర్కొన్నారు. వీటన్నింటినీ ఆయా సచివాలయాల పరిధిలో అందరూ పాటించాలని చెప్పారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు తీసుకోవాల్సిన చర్యలను ప్రచారం చేయాలని చెప్పారు. జనము ఎక్కువగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

# బాడుగ పేరుతో ఘరానా దోపిడి

**ఒక అరెస్టు అరెస్టు, పరారీలో మరో ఇద్దరు**
**రూ. 20 లక్షల విలువైన కారు స్వాధీనం**
**కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు**



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నుండి ఇన్నోవా కారును బాడుగకు తీసుకుని కడపకు వచ్చి కారు డ్రైవరును విచక్షణారహితంగా కొట్టి ఇన్నోవా కారును, రెండు మొబైల్ ఫోన్స్, బంగారు, వెండి వస్తువులను దోపిడీ చేసిన నేరస్తుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 20 లక్షలు రూపాయలు విలువ చేసే ఇన్నోవా కారును చిన్న చౌక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎస్పీ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు, అరెస్టు అయిన వారిలో కడప నకాష్ కు చెందిన పఠాన్ ముర్ఫాత్ ఖాన్ అలియాస్ ఉమర్ ఖాన్, తోపాటు మరో ఇద్దరు పరారీలో ఉండగా, అదుపులోకి తీసుకున్న మరో బాలుడు కూడా ఉన్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి ఏ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు చేసినట్టు తెలిపారు. పరారీలో ఉన్న నిందితులు నూరుల్లా అలియాస్ నూర్, తాజుద్దీన్ అలియాస్ తాజ్ కడపకు చెందిన ఈ ఇద్దరు హైదరాబాద్ నుండి ఒక ఇన్నోవా కారును బాడుగ కోసమని తీసుకుని, కారును దొంగలించాలనే ఉద్దేశంతో మార్చి 16న కడపకు తీసుకుని వచ్చినట్టు తెలిపారు. డ్రైవర్ శ్రీకాంత్ ను కడపలో పటాన్ ముర్ఫత్ ఖాన్ ఇంకొక బాల నేరస్థుడి సహాయంతో దాడి చేసి అతని వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లు, ఒక బంగారు చైన్, రెండు వెండి ఉంగరాలను దొంగిలించి, అతన్ని ఔటర్ రింగు రోడ్డులో వదిలేసి కారుతో పరారయ్యారు అని తెలిపారు. డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిన్నచౌక్ పోలీస్ స్టేషన్లో దోపిడీ కేసు నమోదు చేసి ఎట్టకేలకు చేదించినట్లు తెలిపారు. ప్రత్యేకమైన నిఘా ఉంచి నిందితులను వాటర్ గండికి పోవు రోడ్డులో ఏ వన్ మొదరన్ రైస్ మిల్ సమీపంలోని బీడు పొలాల వద్ద పటాన్ ముర్ఫత్ ఖాన్ ను అరెస్ట్ చేసి ఇంకొక బాల నేరస్థుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితులు నూరుల్లా, తాజుద్దీన్ పరారీలో ఉన్నారు. వారికోసం ప్రత్యేక బృందాలతో నిఘా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఈ కేసు చేద్దామని కృషి చేసిన చి న్న చౌ క్ ఇన్స్పెక్టర్ జి.ఓబులేసు, చిన్నచౌక్ సబ్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రాజరాజేశ్వరరెడ్డి చిన్నచౌక్ హెడ్ కానిస్టేబుల్లు వేణుగోపాల్,శివకుమార్,ఈశ్వరప్రమేష్ బాబు,రామచంద్రారెడ్డి కానిస్టేబుల్లు పివి శ్రీనివాసులు, ఖాధర్ హుస్సేన్, సుధాకర్ యాదవ్,నాగరాజు, మాధవరెడ్డి, రవిప్రకాశ్ రెడ్డి,గోపాల్, ప్రదీప్ కుమార్, ఓబులేసులను డి.ఎస్.పి అభినందిస్తూ రివార్డుల కొరకు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు.

# బెంగుళూరు బేకరిలో విద్యుత్ షాక్ సర్క్యూట్

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని కడప రోడ్డులో ఉన్న బెంగళూరు బేకరిలో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించాయి. దీంతో స్వీట్ కు చెందిన మెటీరియల్, మిషన్ దగ్ధం కావడం జరిగింది. సంతోష్ కుమార్ అనే వ్యక్తి బ్రతుకు దెరువు కోసం వృషబాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన వాణిజ్య గదుల్లో బెంగళూరు బేకరిని పెట్టడం జరిగింది. రోజూ లాగే షాపుకు బీగాలువేసి ఇంటికి వెళ్లడం జరిగింది. అయితే మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమీపంలో బెంగళూరు బేకరిలో నుండి దట్టమైన పోగ రావడంతో సమీపంలో ఉన్న దుకాణాపు యాజమాని నాగ సుబ్బారావు అనే వ్యక్తి చూసి బేకరి యాజమాని సంతోష్ కుమార్ కు సమాచారం ఇచ్చారు. అలాగే ఫైరింజన్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఫైర్ అఫీసర్ శివరామిరెడ్డి సంఘటన వద్దకు తన సిబ్బందితో వచ్చి చెలరేగుతున్న మంటలను ఆర్పి వేయడం జరిగింది. బేకరిలోనే స్వీట్లు తయారి కూడ చేస్తుండడంతో విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల మంటలు వచ్చినట్లు ఫైర్ అధికారి శివరామిరెడ్డి చెప్పారు. సకాలంలో సమాచారం ఇవ్వడం వలన పెద్ద ప్రమాదం తప్పిదని చెప్పారు. వంట గదిలో




ఉన్న స్వీట్లుకు చెందిన మెటిరియల్ పూర్తి మంటల్లో ఖాలి పోయిందని చెప్పారు. అగ్ని ప్రమాదం జరగడం వలన దాదాపు రూ 6 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడైన బేకరి యాజమాని సంతోష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు. మంటలు ఆర్పి కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది సోలార్ బాష, సురేంద్రనాథ్ రెడ్డి, రఫీ బాష, నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# రాజకీయకక్ష సాధింపు కోసం ..చిరుఉద్యోగి పై ప్రతాపమా !

**వైసీపీ ప్రభుత్వంలో చెప్పినట్టు వినలేదని నేపంతో ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు - ఎన్నికల సమయంలో సస్పెండ్ చేసిన సంబంధిత అధికారులు కోర్టు ఆర్డర్‌ను దిక్కరిస్తున్న కాంట్రాక్టర్,రాజకీయ నాయకులు - ఆత్మహత్య శరణ్యం అంటున్న షిఫ్ట్ ఆపరేటర్ హుస్సేన్ పీరా**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం టేకూరుపేట సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న హుస్సేన్ పీరా వైసీపీ ప్రభుత్వంలో చెప్పినట్టు వినలేదని నెపంతో రాజకీయకక్ష సాధింపు ధోరణితో చిరుఉద్యోగి పై ప్రతాపము చూపారు. వివరాలు వెళితేపోరుమామిళ్ల మండలం టేకూరుపేట సబ్ స్టేషన్‌లో 2008 జనవరి ఒకటో తేదీన షిఫ్ట్ ఆపరేటర్ గా విధుల్లో చేరినట్లు సి.హుస్సేన్ పీరా తెలిపారు. అనంతరం అతను మీడియాతో మాట్లాడుతూ విధుల పట్ల ఇప్పటివరకు తనపై ఎలాంటి రిమార్క్ లేదని తెలిపారు. 2024 ఎన్నికల కోడ్ సమయంలో తనపై కక్ష పూరితంగా, తనకు గిట్టని వాళ్లు నాపై శత్రుత్వం పెంచి వీడియోలు, ఫోటోలు తీసి ఎలక్షన్ అధికారులకు పంపినట్లు తెలిపారు. దానిని ఆర్డీవో , మైదుకూరు డి ఈ. కాంట్రాక్టర్ నర్సారెడ్డికి లెటర్ పూర్వకంగా ఇచ్చినప్పుడు అతను రెండు నెలలు విధులు నుంచి నన్ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. జూన్ 6 ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నేను విద్యుత్ శాఖ ఎస్సీ ని కలవగా మాదేముంది మీ కాంట్రాక్టర్ నీకు వీధుల్లోకి తీసుకోవాలి. మేము విధుల్లోకి తీసుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎస్సీ తెలిపినట్టు ఆయన తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్ నర్సారెడ్డి తో కలవగా టిడిపి బద్వేల్ మాజీ శాసన సభ్యులు విజయమ్మ వాళ్లు చెప్పినట్టు నేను వింటాను. వాళ్ల దగ్గర నుంచి నాకు ఫోన్ కాల్ వస్తే నేను విధుల్లోకి తీసుకుంటానని కాంట్రాక్టర్ చెప్పినట్లు తెలిపారు. తర్వాత కాంట్రాక్టర్ నర్సారెడ్డి సలహా మేరకు కోర్టుకు వెళ్లి ఆర్డర్ కూడా తెచ్చుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్ నర్సారెడ్డిని కలిస్తే విజయమ్మ వారి కుమారులు రితీష్ రెడ్డిలు చెబితే నేను నీకు విధుల్లో చేర్చుకుంటానని తెలిపారన్నారు. ప్రస్తుతం ఆపరేటర్ హుస్సేన్ పీరాకు ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబాన్ని పోషించుకోవడానికి చిరుద్యోగం అయిన షిఫ్ట్ ఆపరేటర్ పై ఆధారపడి జీవిస్తున్నాం అని తెలిపారు. కాంట్రాక్టర్ నర్సారెడ్డిని ఎన్ని దఫాలు కలిసినను పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలిపారు. నాకు రాజకీయ నాయకులు చెబితే నేను నీకు విధుల్లోకి




తీసుకుంటాను అని నర్సారెడ్డి చెప్పడం జరిగిందన్నారు. నువ్వైతే నాకు ఒక రూపాయి కూడా ఇవ్వవు కొత్త వాళ్లకు ఇస్తే ఎనిమిది లక్షల నుంచి పది లక్షలు ఇస్తారని నర్సారెడ్డి చెబుతున్నట్లు తెలిపారు. అందువలన గత రెండు రోజుల నుంచి తిరుపతిలో మా యూనియన్ తరపున ధర్నాలో పాల్గొన్నట్లు తెలిపారు. నేను కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నానని,నన్ను విధుల్లోకి చేర్చుకోని ఎడల నేను మా భార్య పిల్లలు కలిసి ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందన్నారు. అందుకు ప్రధాన కారకులు కాంట్రాక్టర్ నర్సారెడ్డి మరియు రాజకీయ నాయకులే అని మీడియా ద్వారా తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుంది. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసాం. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. కడప నియోజకవర్గంలో లబ్ధిదారులకు రూ . 16,48,179/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి పంపిణీ చేశారు.

# చక్కని జీవనశైలితో అనారోగ్యాలకు దూరం: డాక్టర్ తేజస్విని

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** సరైన జీవనశైలిని అనుసరిస్తే మహిళలు అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చని గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్విని పేర్కొన్నారు. యోగి వేమన విశ్వ విద్యాలయము ఉమెన్ సెల్, యోవేవి జాతీయ సేవా పథకం యూనిట్ -9, పల్లా హాస్పిటల్, కడప వారి సహకారముతో అన్నమాచార్య సెనెట్ హాల్ లో " గైనకాలజికల్ సమస్య లపై మహిళల కు అవగాహన కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ప్రొ. పి. పద్మ ప్రారంభించగా, ప్రిన్సిపాల్ ప్రొ. ఎస్. రఘునాథ రెడ్డి సభా అధ్యక్షత వహించారు. డా. తేజశ్వని స్త్రీ లలో సాధారణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురుంచి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి ఇంట్లో మహిళల పాత్ర గురించి చెప్పక్కర్లేదు. మహిళ తన జీవితంలో పని, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. ఒకప్పటితో పోలిస్తే మహిళలు కెరీర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో ఇంట్లో పనులు. ఆఫీస్ పనులతో బీజీ అయిపోతున్నారు. ఈ బిజీ జీవితంలో మహిళలు తమ బాధ్యతల్లో పడిపోయి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. 40 ఏళ్ళ తర్వాత ఆడవారికి ఎన్నో సమస్యలు వస్తాయి. వయసు పెరగడం, సరైన జీవనశైలి, ఇతర కారకాల ప్రభావాలతో ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. సాధారణంగా ఆడవారికి మెనోపాజ్ సమస్య వస్తుంది. ఆ లక్షణాలు ముందే తెలుసుకొని వైద్యుల సలహాలు మేరకు ట్రీట్మెంట్ తీసుకోవాలన్నారు. సాధారణంగా 30 నుంచి 40 ఏళ్ళ వయసులో ఆడవారికి బ్రెస్ట్ క్యాన్సర్ వంటి సమస్యలు వస్తాయి. సరైన ఆహార నియమాలు లేకపోవడం, జీవనశైలి సరిగ్గా లేని కారణంగా బ్రెస్ట్ క్యాన్సర్ సమస్య వస్తుంది. రెగ్యులర్ చెకప్స్ చేసుకోవడం, డాక్టర్ని కలిసి సలహాలు, సూచనలు పాటించడం వల్ల ఆ సమస్యను దూరం చేసుకోవచ్చు. హెచ్పివి వాక్సిన్ గురుంచి తెలియ జేస్తూ. ప్రతి ఒక్కరు బాలురు,బాలికలు ఈ వాక్సిన్ వేసుకోవటానికి ప్రయత్నం చేయాలన్నారు. దీనివలన సెర్వికల్ , అనల్ , ఉల్వర్ , వజినల్, హెడ్ అండ్ నెక్ కాన్సర్ రాకుండ నివారించవచ్చన్నారు. విద్యార్థులు వారి సందేహాలను



నివృత్తి చేసుకున్నారు. ఆర్థోపెడిస్ట్ డా. పల్లా అభిలాష్ విటమిన్ డి లోపం ఆర్థోపెడిక్స్, ట్రామాటాలజీ ప్రోబ్లమ్స్ ని వివరించారు. విటమిన్ డి లో అనేక ప్రయోజనాలు ఉన్నాయి,వీటిలో ఎముకలు మరియు దంతాలను ఆరోగ్యంగా ఉంచడం, బోలు ఎముకల వ్యాధి, రికెట్స్ వంటి వ్యాధులను నివారించి , డయాబెటిస్ బారిన పడే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెప్పారు. విద్యార్థినిలకు మహిళా సిబ్బందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ కార్య క్రమంలో డా. తేజశ్వని , డా. పల్లా అభిలాష్ ని సత్కరించారు. ఈ కార్య క్రమములో యూనివర్సిటీ ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. నరేష్ కుమార్ రెడ్డి , ,ఉమెన్ సెల్ డైరెక్టర్స్ ప్రొ ఎల్ . మాధవి , ప్రొ. డి విజయ లక్ష్మి , ప్రొ. అను ప్రసన్న, బిందు , ఎన్ఎస్ఎస్ యూనిట్-9 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె . శ్రీనివాస రావు, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.







# ఇంటింటికి దీపం వెలుగులు

**మహిళల అభ్యున్నతి, సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు**

**ఉచిత గ్యాస్ సిలిండర్.. ఆర్థిక తోడ్పాటు లభించడంతో మహిళల్లో వెల్లువిరిసిన ఆనందోత్సవాలు**

**జిల్లాలో మొదటి విడత రాయితీ సిలిండర్ల కింద 3,74,881 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.29.42 కోట్లు జమ**

**ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూలై వరకు రెండో విడత బుకింగ్‌లు**

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లు "దీపం2.0" పథకం ఎంతోమంది మహిళల్లో వెలుగులు నింపింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా "దీపం 2.0" పథకం అమలు చేస్తామని చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగింటి ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టారు.పేదల సమస్యలు అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తోంది .దీపం - 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మహిళల జీవితాల్లో మార్పుకు సహకారం**

పేద మహిళలు ఆరోగ్యానికి భరోసానిస్తూ వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించే లక్ష్యంతో దీపం 2 పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా కోటి యాభై లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతోంది. గతంలోనే 2014-19 సం.లో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదే. ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 24 గం.ల నుండి 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది.ఒక్కో సిలిండర్ ధర దాదాపుగా రూ 876 ఉండగా అందులో కేంద్రం రాయితీ 25 రూపాయలు వరకు అందిస్తుంది. మిగిలిన 851 రూపాయలను సిలిండర్ అందిన 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సంస్థల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. గత సంవత్సరం నవంబరు లో ప్రారంభమైన సిలిండర్ల బుకింగ్ మొదటి విడత లో జిల్లాలో 99 శాతం నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు.ఇందులో బీపీసీఎల్ కింద 53,547 మంది లబ్ధిదారులకు రూ 4.21 కోట్లు విడుదల కాగా, హెచ్పీసీఎల్ కింద 1,28,689 మంది లబ్ధిదారులకు రూ 10.03 కోట్లు, ఐఓసీఎల్ కింద 1,92,645 మంది లబ్ధిదారులకు రూ 15.17 కోట్లు విడుదల చేశారు. మొత్తంగా జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ నిధుల కింద రూ 29.42 కోట్ల రూపాయలను 3,74, 881 లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.

**ఈ కేవైసీలకు సత్వర పరిష్కారం...**

ఈ- కేవైసి ఇబ్బందులు ఉంటే వాటిని త్వరిత గతిన పరిష్కరించి అర్హులైన అందరికీ దీపం 2 పథకం లబ్ది చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారు.పథకం కింద 2024-25 సంబంధించి మొదటి ఉచిత గ్యాస్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధిదారులు నమోదు చేసుకునే వెసలు బాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.రెండవది ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూలై లోపు బుకింగ్ లు ప్రారంభం కానున్నాయి.మూడవది ఆగస్టు1 నుండి నవంబర్ 31 లోపు నమోదు చేసుకోవాలి,వెరసి మొత్తం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వం దీపం -2 పథకం పేద మహిళలకు వరంగా అమలు చేస్తోంది . మహిళల ఆరోగ్య పరిస్థితిని మార్చేందుకు, మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపం పథకాన్ని ఎంతో ఉపయోగపడుతుంది

**అర్హులు సద్వినియోగం చేసుకోవాలి**

యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారులు ప్రభుత్వం ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లో భాగంగా దీపం- 2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తోంది. ఈ బృహత్కరమైన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ఉచిత గ్యాస్ సిలిండర్ కు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు,సలహాలు కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి తెలుపవచ్చు.

**ప్రణాళికాబద్ధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు**

రాష్ట్రంలో కనీ విని ఎరగని విధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా ప్రణాళికాబద్ధంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేసింది అందులో భాగంగా గ తేడాది మూడు ఉచిత గాస్ సిలిండర్ అందించే దీపం-2.0 పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందించనుంది.

## మహిళా సాధికారత దిశగా అడుగులు

**కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికార దిశగా అడుగులు వేస్తోందని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. అందులో భాగంగా పేదింటి మహిళలందరికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్సిండర్లను అందించే విధంగా దీపం2.0 పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలో మొదటి విడత ఉచిత గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి 99 శాతం నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కేవైసీలో ఏవైనా సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులందరూ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### లబ్ధిదారుల మనోతాలు

**దీపం పథకంతో మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు**

మాకు గతంలో తెదేపా ప్రభుత్వం హయాంలోనే గ్యాస్ కనెక్షన్ వచ్చింది. ప్రస్తుతం ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను ఇవ్వడం ద్వారా వచ్చే 2500 రూ.ఇంటి అవసరాలకు ఉపయోగపడుతుందని ఆనందంగా చెప్పారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని మహిళలకు ఎంతో సహాయకంగా ఉంటుందని ఆర్థికంగా తోడ్పాటు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు.

**- లక్ష్మమ్మ, కమలాపురం**

**మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి**

కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. మహిళలు వంటగదిలో ఇబ్బందులు ఎదుర్కొనకూడదనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం2.0 పథకం కింద పేదలందరికీ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న 24 గంటల్లోపే మాకు ఇంటికి వచ్చింది. అలాగే నగదు కూడా ఒక రోజులోనే జమ అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు.

**- ఆదిలక్ష్మి, అంగడి వీధి, కడప.**

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎఫ్‌డిఓ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం మత్స్య శాఖ అభివృద్ధి అధికారిగా బాలరాజు నూతనంగా భాధ్యతలు చేపట్టారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ కర్నూల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వర్తించి ప్రమోషన్ పైన బ్రహ్మంగారి మఠంకు ఎఫ్ డి ఓ రావడం జరిగిందని అలాగే లైసెన్స్ కలిగిన మత్స్య కారులకు ప్రభుత్వం నుంచి స్కూటర్, వలలు, ఇంకా సామగ్రి సబ్సిడీ తో వస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, లైసెన్స్ కలిగిన మత్స్య కారులు ఇన్సూరెన్స్ చేసుకోవాలని, చేపల వేటకు వెళ్ళినప్పుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోతే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, అలాగే నిషిద్ధ టైం లో వేట వెళితే కేసు నమోదు చేస్తామని, లైసెన్స్ లేని వారు బ్రహ్మసాగర్ లో వేట కొనసాగిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీ పై వెళ్ళిన ఎఫ్ డి ఓ కిరణ్ కుమార్, మత్స్య కార సిబ్బంది బాలిరెడ్డి, రెహ్మాన్, బాలకొండయ్య, బెస్త సంఘం నాయకులు బోల శ్రీనివాసులు, తుపాకుల రమణయ్య మత్స్య కారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత వీరయ్య మృతదేహానికి నివాళులు

వేంపల్లి మేజర్ న్యూస్ : వేంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామం వేంపల్లి మండలం ఎన్టీఆర్ వీరాభిమాని దేశ్ వీరయ్య మరణించారు వారికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు ఘన నివాళులర్పించడం జరిగింది. ఎన్టీఆర్ వీరాభిమాని అయినా దేశ్ వీరయ్య గారు వారి ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా కానీ ఎన్టీఆర్ చిత్రంటాని బహుమతిగా ఇచ్చేవారు మరియు ఎన్టీఆర్ జయంతి వర్ధంతికి తప్పకుండా తాళ్లపల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేసేవారు. ఇలా ఎన్టీఆర్‌పై వారు చూపిన ప్రేమ అభిమానాలను ఈ సందర్భంగా ఈ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు గుర్తు చేసుకోవడం జరిగింది.





## సిపి డబ్ల్యూ ఎస్ స్కీంను సందర్శించిన జడ్పీ సీఈవో

ముద్దనూరు మేజర్ న్యూస్: గండికోట రిజర్వాయర్ లో అంతర్భాగమై ఉండి, ముద్దనూరు మండలంలోని 24 గ్రామాలకు సురక్షిత తాగునీరు అందిస్తున్న సిపి డబ్ల్యూ ఎస్ స్కీం ను జిల్లాప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఓబుళమ్మ మంగళవారం విచ్చేసి, సందర్శించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. అక్కడే సంబంధిత, అధికార సిబ్బందితో సమావేశం నిర్వహించి అన్ని గ్రామాలకు మంచినీరు సక్రమంగా అందడానికి పలు సూచనలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో వివరించారు. అనంతరం ముద్దనూరు పట్టణంలోని ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్ ను పరిశీలించి నీటి కొరత లేకుండా చూడాలని కార్యదర్శి ఆదేశించడం జరిగింది అన్నారు. అనంతరం ముద్దనూరు మండల ప్రజా పరిషత్ కార్యాల యాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేసి ఎంపీడీవో ముకుందా రెడ్డి, ఏవో పరిపూర్ణ అరుంధతి నీ అభినందించారని ఎంపీడీవో వివరించారు. ఉద్యోగులందరూ సమయ పాలన పాటించాలని ఆదేశించినట్టు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో కొర్ర వేరుశనగ పరిశీలన

## రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ




కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండల పరిధిలోని విబరాపురం మరియు గంగవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో కొర్ర, వేరుశెనగ పంటలను పరిశీలించి నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వేరుశనగ పంట విత్తిన 40 నుండి 50 రోజుల మధ్య ఎకరానికి 200 కిలోల జిప్సం పొలంలో చల్లుకోవాలని దీని ద్వారా గింజ పరిమాణము మరియు నూనె శాతం పెరుగుతుందని తెలియజేశారు. ఆకుమచ్చ తెగులు గుర్తించిన వెంటనే ఒక ఎకరానికి 400 గ్రాముల మంకోజబ్ మరియు 200 గ్రాముల కార్బెండిజం లేదా హెక్షా కేనజోల్ 5% ఎస్ సి 400 మిల్లీలీటర్లు 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాండం కుళ్ళ తెగులు నివారణకు ఒక ఎకరానికి 200 25.9% ఈసీ లేదా హెక్సాకెన్జోల్ 5% ఎస్సీ, 400 మిల్లీలీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. సాగునీటి వేరుసెనగ రైతులు గింజ నాణ్యత మరియు అధిక దిగుబడి కొరకు ఎకరానికి రెండు కిలోలు నుండి మూడు కిలోలు 19:19:19 ద్రావణాన్ని 70 నుండి 80 రోజులకు తరువాత పది రోజులకు 13:0:45 ని పిచికారి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమం భాగంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. భూసారాన్ని పెంపొందిం చుటకు సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు వాడకంను పెంచా లని తెలియజేశారు.వరి పంటపై సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పద్ధతులను వివరించడం జరిగింది. ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వెంకటకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల కోసం టిడిపి నాయకులు ఏనాడు పోరాడలేదు

## కూటమి ప్రభుత్వంపై లింగాల మండల వైకాపా నాయకులు ధ్వజం



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ రైతుల సమస్యల కోసం టిడిపి నాయకులు ఏనాడు పట్టించుకోని పాపాన పోలేదని చంద్రబాబు దగ్గర మే ప్పు పొందేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిలు పూట పోటీగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వైఎస్ఆర్సిపి లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి రైతు విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం భాకరాపురం లోని వైయస్ జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈదురుగాలకు గాలివానలకు దెబ్బతిన్న పంటలు విషయం తెలుసుకొని పంటలను పరిశీలించేందుకు రైతులను ఓదార్చేందుకే మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి పంట పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. మీ నాయకుడి దగ్గర మీరు మెప్పు పొందేందుకు దెబ్బతిన్న అరటి తోటల్లో పరిశీలించడం జరిగిం దన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో పరిపాలన నుంచి చిత్రావతికి నీరు తెప్పించిన ఘరత కూడా జగన్మోహన్ రెడ్డి అన్నారు కృష్ణా జలాలు లింగాల గుడివాలు కుడి కాలువ ఎలంకాల ద్వారా విడుదల చేయడం తో బోర్లలో నీరునిలువు ఉండేది అన్నారు. రైతుల సమస్యల కోసం పులివెందుల ప్రాంత ప్రజల కోసం మీరు ఏనాడైనా పోరాడారని వారు ప్రశ్నించారు. పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో సుమారు 500 కోట్లతో మెడికల్ కళాశాలను మా నాయకుడు జగన్మో హన్ రెడ్డి హయాంలో కళాశాల నిర్మిస్తే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కేంద్రం 50 మెడికల్ కళాశాల సీట్లు కేటాయిం చిన వాటిని వెనక్కి పంపించిన ఘనత కూడా టిడిపి నాయకులు గాని వారన్నారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ప్రకృతి వైపరీతాల వల్ల జరిగిన నష్టాలను తెలుసుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లింగాల మండలంలోని పలు గ్రామాల్లో పండించడం జరిగిందన్నారు ఇక్కడ పండించిన పంటిని నిలువు చేసుకొని ఎందుకు 25 కోట్లతో పులివెందుల ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ ను కట్టించిన ఘనత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పనులను వైఎస్ఆర్ గ చేయడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేయడం జరిగింది కానీ ప్రభుత్వం అధికా రం లోకి వచ్చిన తర్వాత వాటిని వినియోగించుకోవడంలో ఘోరంగా వివరమైంది అన్నారు. వాటిని పూర్తి చేస్తామన్న ఆలోచన కూడా మీకు లేదన్నారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో వెలిగండ్ల నుంచి తాత్రెడ్డిపల్లి ప్రాంతాలకు సొంత నిధులతో పనులు చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. టమోటా కు గిట్టుబాటు ధర కల్పిస్తామని టిడిపి నాయకులు చెప్పారు అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న వాటి గురించి పట్టించుకోలేదు రైతుల సమస్యలను పరిష్కరించడం లేదు అని వారు అన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు మల్లికార్జునరెడ్డి మల్లి కేశవరెడ్డి హేమాపతి పాల్గొన్నారు

# పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

వేంపల్లె,మేజర్ న్యూస్ : స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు, పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధుల ఆశ్రమంలో, లింగాల గ్రామం వద్ద ఉన్న దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా పేదలకు, వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు. పేదలకు ఆదుకోవాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఇలాంటివి పలు సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి చెప్పారు. పేదలకు సేవ చేయడం అనేది గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. రమేష్, కార్యదర్శి జి.నాగశేషారెడ్డి, కోశాధికారి ఎన్.నరసింహులు, వేంపల్లి సబ్ డివిజన్ డిప్యూటీ



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వెంకట నాగేంద్ర, పులివెందుల పట్టణం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురుమోహన్ రెడ్డి, పులివెందుల డివిజన్ ఎఇలు, ఉద్యోగులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్-ఈద్ మిలాన్ బాయ్కాట్ చేయండి



పులివెందుల మేజర్ న్యూస్ వక్ఫ్ తీర్మానం బిల్లును సపోర్ట్ చేసిన ప్రక్రియలో భాగంగా జమీయత్ ఉలమా ఎ హింద్ చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, మరియు చిరాగ్ పాశ్వాన్‌ల వారు ఇచ్చే ఏ విందు కార్యక్రమం లో నైనా అనగా ఇఫ్తార్ మరియు పండుగ రోజు విందులను బాయ్కాట్ చేసింది. దేశవ్యాప్తంగా ప్రతి ముస్లిం సోదరుడు బాయ్కాట్ చేయాలని ఆదేశాలను జారీ చేసారు. ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ అర్షద్ మదిని. జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్ విలేకరులతో మాట్లాడుతూ వర్క్ బిల్లు కు మద్దతిచ్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇఫ్తార్ విందును బీహార్ ముస్లిం సోదరులు ఇప్పటికే బహిష్కరిం చారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఇఫ్తార్ విందును ఆంధ్రప్రదేశ్ ముస్లిం సోదరులు కూడా బహిష్కరించారని, రంజాన్ మాసం కాబట్టి ప్రజలు ఉపవాసం ఉండి ఎటు వంటి ఉద్యమాలు చేపట్టలేదు పండుగ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ముస్లిం నేతలు,ఓబిసి, ఎస్సీ ఎస్టీ దళిత ఇతర మైనార్టీ వర్గాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకో చేయటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# విశ్వనాథరెడ్డిని కలిసిన అచలానంద ఆశ్రమ పీఠాధిపతి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డిని వారి స్వగృహంలో తోటపల్లి శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి మంగళవారం ఆయనను కలవడం జరిగింది. విరజానంద స్వామి తెలుగు సంవత్సరాది ఉగాది కాల మానిని అందజేసి, విశ్వ వసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారు పలు రకాల ఆధ్యాత్మిక విషయాల గురించి చర్చించడం జరిగింది. విశ్వనాధ్ రెడ్డి స్వామివారికి ధన్యవాదాలు తెలియజేశారు

# ఎస్‌కేఆర్ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్‌లో మీట్ అండ్ గ్రేట్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ స్థానిక ఎస్ కే ఆర్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్‌లో "మీట్ అండ్ గ్రేట్" ప్రోగ్రాం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడినది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా గారు ఈ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం యొక్క ప్రాధాన్యతను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ ప్రోగ్రాం ప్రతినెలా నాలుగవ శనివారము, వివిధ రంగాలలో ఉన్న నిష్ణాతులను పిలిపించి విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా ముఖ్య అతిథి శ్రీ మహేష్ చందూరి సీనియర్ ఫ్యాకల్టీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంటర్నేషనల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అయినటువంటి మహేష్ గారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో భాగమైన బ్రీథింగ్ టెక్నిక్స్, మెడిటేషన్, పర్సనల్ గ్రోత్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ గురించి వివరించారు. అంతేకాకుండా విద్యార్థినులు పర్సనల్, అకాడమిక్ అండ్ సోషల్ లైఫ్ లను ఏ విధంగా బ్యాలెన్స్ చేసుకోవాలనే విషయాన్ని క్లియర్గా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగవ సెమిస్టర్ బిఏ హిస్టరీ అండ్ ఎకనామిక్స్ విద్యార్థులు 20 మంది పాల్గొన్నారు. విద్యార్థినులు ముఖ్యఅతిథితో ముఖాముఖిలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ ప్రోగ్రాం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ప్రోగ్రాం కన్వీనర్ పి. సుజాత మరియు ఇతర ఆంగ్ల శాఖ అధ్యాపకులు డాక్టర్ బి. కేశవరెడ్డి, శ్రీమతి జి.పి. ఆశాలత శ్రీ జి. అజ్మతుల్లా, డాక్టర్ ఏ.వి. రమణ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అయిన శ్రీ మహేష్ గారిని కళాశాల ప్రిన్సిపల్ మరియు ఇతర అధ్యాపక బృందం దుశ్శాలువతో సత్కరించడం జరిగినది.

# సగినాల ప్రకాష్ బిషప్ పట్టాభిషేకాన్ని జయప్రదం చేయాలి

## బిషప్ డాక్టర్ గాలి బాలి



కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) ఏప్రిల్ 9న ఉదయం 10 గంట లకు కడప మరియాపురం లోని సెయిం ట్ జోసెఫ్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరుగు సగినాల పాల్ ప్రకా ష్ బిషప్ పట్టాభి షేక మహెూత్సవా న్ని జయప్రదం చేయాలని, కడప అపోస్తలిక పాలన అధికారి బిషప్ డాక్టర్ గాలి బాలి అన్నారు.సోమవారం స్థానిక బిషప్స్ హౌస్‌లో వికర్ జనరల్ తలారి బాలరాజు అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సమావే శం జరిగింది.ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిషప్ గాలి బాలి మాట్లాడుతూ,రెండు తెలుగు రాష్ట్రాల నుండి 30 మంది బిషప్ లు పాల్గొంటారన్నారు, అంతేకాకుం డా ఢిల్లీ నుంచి కతోలిగా ముఖ్య ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు వివిధ విభాగాలకు సంబంధిం చిన ప్రతినిధులతో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 9వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు మరియాపురం లోని పాత చర్చి నుండి బిషప్ ఊరేగింపు ప్రారంభ మై, బిల్డప్ మీదుగా సెయింట్ జోసఫ్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుతుందని చెప్పా రు.ఇందులో భాగంగా రెండు రాష్ట్రాలకు చెందిన గురువులు, కన్యాస్త్రీలు, కతోలిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. కావున జిల్లాలోని ప్రతి విచారణల నుండి కతోలిక విశ్వా సులు మహెూ త్సవానికి తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మహెూత్సవా న్ని క్రమశిక్షణ, ఆధ్యాత్మిక వాతావ రణంలో నిర్వహించడం జరుగు తుందని, ప్రతి ఒక్కరూ భక్తి విశ్వాసాలతో పాల్గొని పట్టాభిషేక మహెూత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.పట్టాభిషేక అనంతరం ప్రజలకు ప్రేమ విందును ఉంటుందని తెలిపారు. ఈ సమావే శంలో ఫాదర్స్ సాంబటూరు సురేష్, ఈరి మరియన్న, ఎండి ప్రసాద రావు, వరప్రసాద్, విజయరావు, ఆనంద్, జోజి రెడ్డి, దేవ సహాయం, లూర్దు రాజు, అనిల్, కమిటీ పెద్దలు ఎండి అల్ఫోన్స్, విజయరాజు, జయపాల్, జోజప్ప, బాలరాజు యాగప్ప, విక్టర్, ఆరోగ్యమాత, క్రీస్తుజ్యోతి, జే యం జై సిస్టర్స్, మడగలం ప్రసాద్, జ్యోతి జార్జి, చంద్ర ఓబన్న కతోలిక పెద్దలు పాల్గొన్నారు.

# నష్టపోయిన అరటి రైతులను ఆదుకోండి

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ అకాల వర్షాల వల్ల, వడగండ్ల వాన, బలమైన గాలికి పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో భారీగా అరటి పంటకు నష్టం వాటిల్లిందని తక్షణమే విచారణ జరిపి నష్టపరిహారం చెల్లించాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు. మంగళవారం విజయ జ్యోతి ఒక ప్రకటన విడుదల చేస్తూ, చరిత్రలో ఎప్పుడు లేని విధంగా వేల ఎకరాలలో వడగండ్ల వాన, బలమైన గాలికి 3000 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఆమె పేర్కొన్నారు. నష్టపోయిన అరటి రైతులకు హెక్టార్కు రూ. 40,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పార్లమెంటు సీట్ల పునర్విభజనపై టిడిపి మౌనం రాష్ట్రానికి నష్టం

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ 2026 లోపార్లమెంటు నియోజకవర్గాల పునర్వి భజన విషయంలో కూటమి పార్టీలు అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రానికి హానికరమని, టిడిపి మౌనం రాష్ట్రానికి నష్టమని విజయ జ్యోతి అన్నారు. 2014లో విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన ప్రత్యేక హెూదా హామీని అమలు చేయకుండా, ఇప్పుడు కొత్తగా పునర్విభజనతో మరింత నష్టపరిచేలా ప్రయత్నిస్తున్నారని, దీనివలన ఆంధ్రప్రదేశ్లోని పార్లమెంటు స్థానాలు, అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయా? తగ్గుతాయా? అని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. పునర్విభజన వలన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులు మరింత తగ్గే ప్రమాదంబీ రాజకీయ ప్రతినిధిత్వం తగ్గడం వల్ల రాష్ట్ర సమస్యలు పార్లమెంట్లో తక్కువగా ప్రస్తావించబడే అవకాశంబీఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే అణచివేతకు గురైన బలహీన వర్గాలు మరింత వెనుకబడే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# సుందరయ్య కాలనీలో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలి

## అధికారులు పరిష్కరించాలంటు సిపిఎం నాయకులు డిమాండ్




బద్వేల్ మేజర్ న్యూస్ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సుందరయ్య కాలనీలో మంగళవారం పర్యటించిన సిపిఎం బృందం పర్యటించి కాలనీలోనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ డ్రైనేజీ వ్యవస్థ లేకుండా పోవడంతో మురికి నీరు ఇళ్ల మధ్యనే ఉండడం వల్ల అనారో గ్యాలకు గురవుతున్నామని కాళివాసులు సిపిఎం బృందానికి తెలిపారని వారు చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులు లను పర్యటించి డ్రైనేజీ కాలవలేక మురికి నీటి వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.. మంగళవారం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా చైతన్య యాత్ర సుందరయ్య కాలనీ నందు ప్రారంభించి పర్యటిం చడం జరిగింది. ఈ యాత్రలో సుందరయ్య కాలనీలో ఉన్నటువంటి ప్రజలు యాత్ర నాయకత్వం దృష్టికి అనేక సమస్యలను తీసుకురావడం జరిగిందని సుందరయ్య కాలనీ ఎగువ ప్రాంతం నుండి ప్రవహిస్తున్న మురుగు నీటిని శాశ్వత ప్రాతిపదికన మురుగు కాలువల నిర్మాణం చేపట్టి ఉరి వెలుపలకు తరలించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యా రని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ సుందరయ్య కాలనీ ఏర్పడి దాదాపు 25 సంవత్సరాలు పైబడి అవుతున్న ఇప్పటికీ మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా రని డ్రైనేజ్ కాలువలు లేక డ్రైనేజ్ మొత్తం రోడ్ల వెంబడి ప్రవహించడంతో ప్రజలు ఆ డ్రైనేజ్ వాటర్‌లో నడవడం వలన అనేక రకాల చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని, రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చాలా ఇళ్లకు నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు లేవని, డోర్ నెంబర్లు లేవని, ఎన్‌ఓసితో మీటర్లు బిగించుకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలా ప్రాంతాలలో బ్రహ్మ సాగర్ పైప్ లైన్ లేదని అదేవిధంగా అనేక సమస్యలు ప్రజా చైతన్య యాత్ర బృందం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు సుందరయ్య కాలనీలో పర్యటించి కాలనీలో ని సమస్యలు లేకుండా చూడాలని డ్రైనేజ్ కాలువ లతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో పేద ప్రజలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతా మన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎంపట్టణ కమిటీ సభ్యులు కె.నాగ బాబు, పి.మోక్షమ్మ, జి. అనంతమ్మ, పి.రాయప్ప, శాఖా కార్యదర్శు లు బాలమ్మ, మస్తాన్ బీ, మూరా ప్రసాద్, సభ్యులు కె. రామలక్ష్మమ్మ గంప సుబ్బరాయుడు, వెంకటరత్నమ్మ, రోజమ్మ, సుబ్బమ్మ, రత్తమ్మ తదితర సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలంలోని పంచాయతీ కార్యదర్శుల సంఘానికి సంబంధించిన ఎన్నికలు మంగళవారం నాడు జరిగాయి. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా వీరపు లక్ష్మీపతి గౌరవ అధ్యక్షులుగా కే. రమాదేవి,, అధ్యక్షులుగా సీఎం గంగులయ్య, ఉపాధ్యక్షులు డి కిరణ్ కుమార్ మహిళా ఉపాధ్యక్షులు ఏ శ్రీకళ జనరల్ సెక్రెటరీగా కే సుధీర్ ట్రెజరర్ గా జె .చంద్రశేఖర్ మరియు జాయింట్ సెక్రటరీస్ గా వై వెంకటప్రసాద్, ఎస్ కరీముల్లా, యు. రవి, ఇక కార్యవర్గ సభ్యులుగా టీ. వెంకటయ్య,, కే సుబ్బారావు, జి ప్రశాంత్ సాగర్, సి సౌజన్య, ఎన్ శశికళ, పి శ్రీవిద్య, జి భాస్కర్ ఎం వినూత్నదేవి కే చెన్నకేశవరెడ్డి ఎన్నుకోబడ్డారు.

# ఆసుపత్రికి వీల్ చైర్ అందజేత



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి దివ్యాంగులు జనార్దన్ రెడ్డికి దాతలు అందజేసిన వీల్ చైర్‌ను మంగళవారం జనార్దన్ రెడ్డి చేతులమీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ కి అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పవన్,ఆర్ ఎం ఓ లు డాక్టర్ నవీన్, డాక్టర్ సుకన్య, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 77 ను రద్దు చెయ్యాలి

## స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ డిమాండ్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పేద,బడుగు,బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జీవో నెంబర్ 77 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలనీ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పత్రిక్రమంగా తెలియజేస్తూ గత ప్రభుత్వం 2020 డిసెంబర్ లో ప్రైవేట్ యూనివర్సిటీలు,పీజీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలో, పీజీ, ఎంబీఏ,ఎంసీఏ లాంటి టెక్నికల్ కోర్సులు చేసే వారికి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వబోమని గత రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవో నెంబర్ 77ను విడుదల చేయడం జరిగింది అని దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొన్నివేల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులుకు దూరం అవుతున్నారని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని యువగలం పాదయాత్ర సందర్భంగా, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 ను రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు అనిప్రభుత్వ యూనివర్సిటీలలో పీజీ కోర్స్ చదివేందుకు సీట్ రాకపోతే ప్రైవేట్ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు,పీజీ సెంటర్లలో మేనేజ్మెంట్ కోటా కింద చేరాలంటే ప్రతి సంవత్సరానికి 45 వేలు రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు,ఆర్థిక పరిస్థితి లేకపోవటం వలన కొన్ని వేల మంది విద్యార్థులు పీజీ కోర్సులలో చేరకుండా,వారి ఉన్నత ఉజ్వల భవిష్యత్తుకు ఆటకం ఎదురవుతుంది అని ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 77 ను రద్దు చేసి, పీజీ కోర్సులు చదువుకోవాలని ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం అవుతామని తెలిపారు

# ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: వేంపల్లె ఆర్టీసీ బస్టాండుల్లో వేచి ఉన్న ప్రయాణికులకు కూటమి ప్రభుత్వం ఆధునిక సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండును పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ, డిఇ పోతురాజులతో కలిసి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్సీ ఆర్టీసీ బస్టాండును పరిశీలించేందుకు రావడంతో ఆర్టీసీ బస్టాండును వెంటనే ప్రారంభించి ప్రయాణికుల కష్టాలను తొలగించాలని ప్రజలు, ప్రయాణికులు కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెంటనే ఆర్ఎం గోపాల్ రెడ్డికి ఫోన్ చేసి బస్టాండును ప్రారభించేంత వరకు తాత్కాలికంగా ఆర్టీసీ బస్సులను బస్టాండులోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీంతో ఎమ్మెల్సీ విన్నపాన్ని ఆలకించిన అర్టీసి ఆర్ఎం అనుమతి ఇవ్వడంతో బస్సులు బస్టాండులోకి వెళ్లేందుకు ఎమ్మెల్సీ దగ్గర ఉండి రహదారిలో మట్టిని తొలించి బస్టాండులోకి బస్సులను పంపించారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలో ప్రయాణికుల కొరకు పాత ఆర్టీసీ బస్టాండును తొలగించి కొత్త ఆర్టీసీ బస్టాండును ఆధునిక సదుపాయాలతో దాదాపు రూ 3కోట్లుతో నిర్మించడం జరిగిందని చెప్పారు. దాదాపు 84 బస్సులు ఆర్టీసీ బస్టాండు మీద నడుస్తున్నట్లు చెప్పారు. రెండు నెలల క్రితం ఆర్టీసీ బస్టాండు పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. చిన్న చిన్న మరమ్మతులు కూడ ఇటీవల పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. అధికారికంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సబితాలతో కలసి త్వరలో ఆర్టీసీ బస్టాండును ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో ఆర్టీసీ బస్టాండును ప్రారభించలేక పోయినట్లు చెప్పారు. వేసవి కాలం ఉండడంతో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎండ లోనే బస్సుల కోసం వేచి ఉంటున్నారని అలాంటి ఇబ్బందులు ఉండ కూడదనే ఉద్దేశంతో తాత్కాలికంగా బస్సులను ఆర్టీసీ బస్టాండు లోకి నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు మరుగుదొడ్లు, నీటి సమస్య లేకుండా చేస్తామని చెప్పారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల దప్పిక తీర్చేందుకు ఆర్ఓ ప్లాంట్‌ను కూడ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదనపు సర్వీసులను కూడ పెట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రొద్దుటూరు బస్సులు నాలుగు రోడ్ల కూడలిలోకి నడపాలని ప్రజలు కోరడం జరిగిందని వాటిపై కూడ పోలీసులు అధికారులతో కలిసి చర్చించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నడిపేందుకు చర్యలు తీసుకొంటామని చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు జివి రమణ, ఆర్‌వి రమేష్, పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణా రెడ్డి, జయశంకర్ రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పులివెందుల జనసేన ఇన్ ఛార్జ్ డాక్టర్ హరీష్, రవిశంకర్ తో పాటు ఆర్టీసీ అధికారులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి, మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశానుసారంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్ జి శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి, ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు న్యాయ సేవా సదన్ కడప నందు మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమము న్యాయ వాదులతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. న్యాయవాదుల పాత్ర, మధ్యవర్తిత్వము మరియు రాజీ నియమాలు, కమ్యూనికేషన్ నిర్వచనము ప్రక్రియ ప్రభావంతమైన మరియు అసమర్ధమైన కమ్యూనికేషన్, ప్రయోజనాలు కమ్యూనికేషన్ రకాలు, కమ్యూనికేషన్ పద్ధతులు, మౌఖిక కమ్యూనికేషన్, అశాబ్దిక కమ్యూనికేషన్, మధ్యవర్తిత్వంలో కమ్యూనికేషన్, రోల్ ప్లే - 3, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, యాక్టివ్ లిజనింగ్, ఫారా ఫొరేజింగ్, సంగ్రహించడం తటస్థ రీఫ్రేమింగ్, ఎజెండాను సెట్ చేయడం, బాడీ లాంగ్వేజ్ ప్రశ్నలు తటస్థతో సానుభూతి, రోల్ ప్లే -4 మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీజీ సురేష్, రిసోర్స్ పర్సన్/ట్రైనర్, కేరళ, జి జ్యోతి, రిసోర్స్ పర్సన్/ట్రైనర్, కేరళ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆక్రమణ స్థలలోని ఇళ్ల క్రమబద్ధీకరణ పథకాని సద్వినియోగం చేసుకోండి

**అంబేద్కర్ నగర్ ను సందర్శించిన ఆర్డీఓ చంద్రమోహన్.. మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి ...గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి**




బద్వేల్ మేజర్ న్యూస్..ప్రభుత్వ ఖాళీ స్థలాలలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులు క్రమబద్ధీకరణ పథకాని సద్వినియోగం చేసుకోవాలిని గద్వాల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్ క్రమ బద్రీకరణ పథకంలో భాగంగా మంగళవారం బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో గల అంబేద్కర్ నగర్ లో పర్యటించిన బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ గారు, మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మరియు గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి వారు మాట్లాడుతూ అనధికార ఆక్రమణ స్థలలోని ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం, ద్వారా రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. క్రమబద్ధీకరణకు అర్హతలుతేది: 15.10.2019 తేది నాటికి అనధికార ఆక్రమణ స్థలంలో నివాస గృహంనిర్మించినివసిస్తూ ఉండాలి కుటుంబంలోని మహిళా సభ్యురాలు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులు లబ్ధిదారుని కుటుంబం లేదా కుటుంబంలోని ఏ సభ్యుడైనా రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ మునుపటి ఏ గృహ నిర్మాణ పథకంలోనూ లబ్ధి పొందకుండా ఉండవలెనని లబ్ధిదారుని కుటుంబానికి లేదా కుటుంబంలోని ఏ సభ్యునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా సొంత ఇల్లు/ఇంటి స్థలం ఉండకూడదు (ఈ పథకం కింద కేటాయింపు ఉత్తర్వుల కోసం ఆమె కోరుతున్న ఇల్లు కాకుండా) ఈ పథకం కింద ఎవరైనా వారి కేటాయింపు ఉత్తర్వులను పొందినట్లయితే, అటువంటి లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాస యూనిట్‌ను విక్రయించినప్పటికీ, ఇంటి స్థలం కేటాయింపుకు అర్హులు కారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 300 చదరపు గజాలు పై బడిన నివాస గృహాలకు బేసిక్ విలువ కట్టి రిజిస్ట్రేషన్ వేల్యూలో తగు నిష్పత్తి ప్రకారం చార్జీలు చెల్లించవలెను. కావలసిన పత్రాలుఆధార్ కార్డు రేషన్‌కార్డు లబ్ధిదారుడు నివసించే ఇంటి ప్రస్తుతం పన్ను రశీదుకరెంట్ బిల్ డాక్యుమెంట్‌లతో మీ సచివాలయం నందు సంప్రదించ వలెను. క్రమబద్ధీకరణ అనంతరం ప్రయోజనాలు300 చదరపు గజాలకు వరకు బిపిఎల్/ఎపిఎల్ కుటుంబాలకు చెందిన అర్హత కలిగిన వారందరికీ (పట్టా జారీ చేసిన తేదీ నుండి 2 సంవత్సరాలు పూర్తయిన తర్వాత పరాయీకరణ హక్కులతో) డి-పట్టాతో పాటు కన్వేయన్స్ డీడ్ ఉచితంగా ఇవ్వబడుతుంది. ఇంటి పన్నులలో పేరు ఉన్నవారు రెండేళ్ల తర్వాత నుండి పేరు మార్పు చేసుకోవచ్చుఅని అన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, గోపవరం తహసిల్దార్ రెడ్డి, మునిసిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు చేయాలి

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



ముద్దనూరు మేజర్ న్యూస్: నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు చేయాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో కందుల తుకాలను, కందుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించినట్లు తెలిపారు..ఖరీఫ్ సీజన్‌లో పంట సాగు చేసి, పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఆసక్తి గల రైతులు అమ్ముకోవాలి అని రైతులకు సూచించినట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో కందుల ధర తక్కువ ఉండటం వలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కందులు అమ్ముకొనుటకు ఆర్‌యస్‌కెల్లో తమ సాగు వివరాలను రిజిస్ట్రే షన్ చేసుకుని, కందులను కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకుం టున్నారని తెలిపారు. రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.అలాగే మండలంలోని శనగ పంట సాగు చేసిన రైతులు కూడా పండించిన శనగలు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడానికి ఆయా రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి తమ పేర్లను,సాగు వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. కందులు ఒక క్వింటాలు రూ. 7550లు శనగలు ఒక క్వింటాలు రూ. 5650లు చొప్పున,మినుములు రూ. 7400ల చొప్పున ఆసక్తి కల రైతులు అమ్ముకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది గ్రామాల రైతులు పాల్గొన్నట్లు వివరించారు.

# 30న శ్రీ పెద్ద పీరయ్య స్వాముల వారి ఆరాధన మహొూత్సవాలు

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి వరమిచ్చే జన్మించిన శ్రీ సిద్ధగురు స్వాముల వారి కుమారులగు శ్రీ పెద్ద పీరయ్య స్వాములవారి ఆరాధన మహొూత్సవాలు ముడుమాల పంచాయతీ శ్రీ సిద్దయ్య స్వాములవారి మఠం నందు ఈనెల 30 ఆదివారం నుంచి 31 సోమవారం వరకు ఘనంగా ప్రారంభం కానున్నట్లు శ్రీ సిద్దయ్య స్వామి వారి మఠం మఠాధిపతులు మరియు శిష్య బృందం తెలిపారు. 30 పూల పూజ శ్రీ సిద్దయ్య స్వామికి శ్రీ పెద్ద పీరయ్య స్వామికి వస్త్రాలంకరణ రాత్రికి గ్రామోత్సవం జరుగును. మైదుకూరు శాసనసభ్యులు మాజీ టిటిడి బోర్డు చైర్మన్ పుట్ట సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం రాత్రికి 10 గంటలకు రేలా రేలా కార్యక్రమం కలదు సినీ ఆర్కెస్ట్రా చిన్నాయపల్లి గ్రామస్తుల సహాయ సహకా రాలతో కలదు. శ్రీ విరాట్ విశ్వకర్మ నాటకమండలి గుండంపాడు వారి నాటక బృందం శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర నాగ రాజేశ్వరి చారి ఆధ్వర్యంలో జరుగును . 31 న ఆదివారం చిన్న బండ ఎక్కువ దూరం లాగిన వృషభ రాజులకు బహుమతులు ఉంటాయి, అలాగే పెద్ద బండలాగు పోటీల్లో ప్రధమ బహుమతి లక్ష రూపాయలు కి, శే ముత్యాల పిచ్చి రెడ్డి జ్ఞాపకార్థం వీరు కుమారుడు జెడ్పిటిసి రామ గోవిందరెడ్డి క్లాస్1 కాంట్రాక్టర్ జౌకుపల్లి రెండవ బహుమతి 70000, క్రీ శే కనపర్తి నాగిరెడ్డి జ్ఞాపకార్థం వీరి కుమారులు రామసుబ్బారెడ్డి గొడ్ల వీడు గ్రామం నేలటూరి సుబ్బారెడ్డి సింగల్ విండ ప్రెసిడెంట్ ములుగు పాడు గ్రామం, తృతీయ బహుమతి 45000 కోన కొండు ఆచారి కొండయ్య ముడుమాల గ్రామం, నాలుగవ బహుమతి 30000 క్రీ శే బసిరెడ్డి పుల్లారెడ్డి వీరి కుమారుడు దుగ్గి రెడ్డి జౌకుపల్లె



గ్రామం ఐదవ బహుమతి 15000 మఠాధిపతులు శ్రీ సిద్దయ్య మఠం వారు బహుకరించెదరు. 16 మనుముల గుండు ఎత్తిన వారికి బహుమతులు 13 మునుముల గుండు ఎత్తిన వారికి బహుమతులు ఉంటాయని తెలిపారు. వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాటు చేస్తామని అలాగే చదువు పందిరిలో అన్నదాన కార్యక్రమం మంచినీటి సౌకర్యం ఉంటాయని తెలిపారు. ఇంకా మరెన్నో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని భక్తులందరూ పాల్గొని శ్రీ సిద్ధయ్య స్వామి శ్రీ పెద్ద పీరయ్యస్వామి ఆశీస్సులతో అందరికీ శుభం కలగాలని వారు కోరారు.

# రాయితీలతో పన్నులు చెల్లించండి

## పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలతో మున్సిపాలిటీ పరిధిలోని పలు పన్నులు చెల్లించుకుని అవకాశం కల్పిస్తోందని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ పులివెందుల పురపాలక సంఘ పరిధిలో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధసంవత్సరానికి జూన్ నెలఖారులోపు మరియు రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించని యెడల 2% వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉంటుంది. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు పురపాలకసంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు, ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను 31.03.2025 లోపు ఒకసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే, అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం... తేదీ: 25.03.2025 లో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం ఆస్థి మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు అరియర్ మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను 50% వడ్డీతో 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికీ కూడా వర్తించును, సదరు వడ్డీలో 50% రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమ కాబడును. కావున ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు వినియోగపరుచుకొని మీ యొక్క ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలని 50% వడ్డీతో ఒకే సారి తేది. 31.03.2025 లోపు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధిలో పాలు పంచుకోవాలిసిందిగా కోరడమైనదని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు.

# మరమత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్న అంగన్వాడి భవనం

## అద్దె భవనాల్లో అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో కొన్ని గ్రామాలలో అంగన్ వాడి సెంటర్లు అద్దె రూము ల్లోనే ఏర్పాటు చేయడం జరుగు తుందని మండల ప్రజలు ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఐసీడీసీ కేంద్రాల ద్వారా బాల్యంలోనే చంటి పిల్లలకు ఇచ్చే ఆహారము ,పిండి,ఉప్మా తదితర వంటకాలు పాలు రవ్వా న్యూట్రిషన్ ఫుడ్ ఎంతో ఉపయోగ పడు తుందనీ, అదే విధంగా బాలింత లకు విటమిన్స్ మినిరల్స్ పుష్కలంగా ఉండాలనీ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన విధానం అమలు చేయడం లో అధికారుల చుట్టూ తిరుగుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నుండి విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. పరిమిత మయ్యాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన అంగన్వాడి సెంటర్ల నిర్వహణ విషయంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా చంటి బిడ్డలకు బాలింతలు గర్భిణీ స్త్రీలకు సంబంధించి అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికహారం అందిస్తూ, సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ పట్ల సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయడంలో ఇటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల చంటి బిడ్డలకు పౌష్టికాహార సౌకర్యం పిల్లల ఆలనా పాలన చూడటానికి సరైన సౌకర్యం లేక గత ఆరు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంచాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని అంగన్వాడి భవనాన్ని వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు పలు దపాలు అధికారుల దృష్టికి తెచ్చిన రాజకీయ నాయకుల సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లున్నారని, మా చంటి పిల్లలు భవిష్యత్తు పట్ల అధికారుల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, పై ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అంగన్వాడీ సెంటర్ లను సందర్శించి ఆ భవనం వాడుకలోనికి వస్తుందో లేదో వెంటనే చర్యలు తీసుకోని చంటి బిడ్డలకు వారి కుటుంబ సభ్యులకు సంబంధిత అధికారులు ప్రత్యాంన్యాయ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు. అంగన్వాడి భవనానికి నిధులు విడుదల చేయక పోవడం వల్ల అంగన్వాడి భవనం పూర్తి చేయలేక పోయాం మొదట భవన నిర్మాణానికి 7 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. భవన నిర్మాణం చేపట్టినప్పటి నుండి 1,60,000 మాత్రమే విడుదల చేశారు మిగిలిన నిధులు చేయకపోవడంతో చేసిన పనులు మధ్యలో ఆపివేసినాము ఈ విషయంపై పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఏ ఒక్కరు పట్టించుకోలేదని అంగన్వాడి సెంటర్ నిర్మాణానికి కాంట్రాక్టర్ పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కత్తి తిమ్మయ్య మాట్లాడుతూ నేను పెట్టిన పెట్టుబడి కూడా నాకు రాకపోవడంతో అప్పులపాలయ్యమని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని అంగన్వాడి కేంద్రం నిర్మాణ ఖర్సులు వెంటనే చెల్లించాలని లేని పక్షంలో ఆ పేద కుటుంబం నష్ట పోతుందని వెంటనే చర్యలు తీసుకొని భవన నిర్మాణం చేపట్టి న వారికి నిధులు విడుదల ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

# కళమల్ల ఎస్సై తిమోతిపై చర్యలు తీసుకోవాలి



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కలమల్ల ఎస్సై తిమోతి తీరుపై గ్రామ ప్రజలు మండిపడ్డారు. మండల పరిధిలోని కలమల్ల పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకట రాజారెడ్డి, భార్య వెంకట సుజాతలు మృతి చెందారు. మంగళవారం న్యాయం చేయాలని స్టేషన్ వద్ద బంధువులు బైఠాయించారు. వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి కారణమైన మారుతి ఓమిని కారు డ్రైవరుతో ఎస్సై లాలూచీ పడి ఒకరోజు కూడా పోలీస్ స్టేషన్ కస్టడీలో డ్రైవర్ ఉంచకుండా వదిలేశారని దీంతో కలమల్ల గ్రామస్తులు ఆగ్రహించి పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించి తమకు న్యాయం చేయాలని కోరారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచి ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలగాల్సిన ఎస్ఐ తిమోతిపై కలమల్ల గ్రామ ప్రజలు, బంధువులు మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి కలమల్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితులకు మద్దతిచ్చారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాలను పరిశీలించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా డీస్పీ వెంకటేశ్వర రావు చేరుకున్నారు. పెద్దఎత్తున పోలీసు బందోబస్తు కలమల్ల పోలీస్ స్టేషను చేరుకున్నారు. మృతుడు రాజారెడ్డి తమ్ముడు వెంకటేష్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ రఫీ తెలిపారు. మృతులకు ఇద్దరు కుమార్తెలు హర్షిత రెడ్డి బీటెక్ ఫైనల్ ఇయర్, రాజశ్రీ సెకండియర్ చదువుతున్నారు.

# బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలు





**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక కడప రోడ్డులోని గాజులపేట వద్ద బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. వేంపల్లి పట్టణంలో చైతన్య నగర్ వీధిలో ఉన్న వై. జగదీశ్వర్ రెడ్డి, తండ్రి శివారెడ్డి మోటర్ బైక్ లో అగ్రహారం గ్రామంలో తమ వ్యవసాయ పొలాలు ఉన్నాయన్నారు. పొలం వద్దకు వెళ్లి తిరిగి వేంపల్లికి వస్తుండగా గాజులపేట వద్ద గుర్తుతెలియని యువకులు అతివేగంగా వచ్చి ఢీకొట్టారని తెలిపారు. దీంతో జగదీశ్వర్ రెడ్డి కి కాలికి, గడ్డానికి గాయాలయ్యాయి. అలాగే బైకు లో వెనకవైపు ఉన్న తండ్రి శివారెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి.

స్థానికులు గమనించి హుటా హుటాన వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కడపకు పంపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సచివాలయాల్లో తాగునీరు ఏర్పాటు

## ఎంపీడీవో వెంకటరమణారెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రజల సౌకర్యార్థం తాగునీరు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు మంగళవారం ఎంపీడీవో సచివాలయాలను సందర్శించి ఆ ఏర్పాట్లను పరిశీలించారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సచివాలయాల్లో ఏదైనా పని నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం మట్టికుండల్లో చల్లని మినరల్ వాటర్ ను అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు సచివాలయాల్లో ఈ తాగునీటి సదుపాయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**చాపాడు మేజర్ న్యూస్:** చాపాడు మండల ప్రధాన కూడలిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలోయువకుడు గాయపడ్డాడు. మండల పరిధిలోని సిబిఐటి కళాశాలలో కేతిరెడ్డి నాగ యశ్వంత్ రెడి (20) తండ్రి రాధాకృష్ణ మూర్తి రెడ్డి సిబిఐటి కాలేజీలో బిటెక్ ఫస్టియర్ చదువుతున్నాడు. తాడిపత్రి మండలం దిగువపల్లెకు చెందిన యస్వంత్ రెడ్డి సిబిఐటీ కళాశాల నుండి చాపాడు వచ్చి తిరిగి కళాశాల వెళ్ళుటకు కూడలి దగ్గర యుటర్న్ తీసుకోవడంలో మైదుకూరు వైపు నుండి వస్తున్న కారు వేగంగా ఢీ కొనడంతో బైక్ పై నుండి పడి బలమైన గాయాలు కావడంతో చాపాడు ఎస్ ఐ చిన్న పెద్దయ్య దగ్గరుండి 108 అంబులెన్సులో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వ డిమాండ్లు నెరవేర్చాలి - తులసి రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వ డిమాండ్లు నెరవేర్చాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెగా డీఎస్సీ కి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగ భృతిని ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని డిమాం డ్ చేశారు. నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడంలో వైకాపా టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే అని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ పూల నజీర్,పట్టణ మాజీ పట్టణ అధ్యక్షుడు జిలానీ బాషా, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఓబయ్య, జయరామ్ రెడ్డి, ఖాజా పీర్, అలీ, సమీర్, అమర్ నాథ్ రెడ్డి, నాగరాజు, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం - ప్రాణ దానంతో సమానం

### మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వరలక్ష్మి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కావ్య అనే గర్భిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు బి పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అయిన యస్. సుబహాన్ చేత స్థానిక సురక్ష బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ నరేంద్ర కుమార్, పాపిశేట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు, కిరణ్ కుమార్, ప్రసన్న కుమార్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. రక్త దాత సుబహాన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రొద్దుటూరులో వైసీపీకి షాక్

### టిడిపి లో చేరిన 25వ వార్డు కౌన్సిలర్, మైనారిటీ నాయకులు నూరీ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు లో మంగళవారం వైసీపీ కి షాక్ తగిలింది. స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో 25 వార్డ్ కౌన్సిలర్ షేక్ మహెనూర్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. కౌన్సిలర్ తో పాటు మైనారిటీ నాయకులు నూరి మరియు 25 వార్డ్ లోని వైసీపీ కార్యకర్తలు 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరగా, ఎమ్మెల్యే, మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా, మున్సిపల్ కౌన్సిలర్స్ మహమ్మద్ గౌస్, కమాల్ బాషా, వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలాని బాషా, నాయకులు ఖలందర్, చల్లా రాజగోపాల్ యాదవ్, కామిశెట్టి బాబు, మీగడ చంద్ర, వద్ది బాలుడు, చింతకుంట కుతుబుద్దీన్, మోతుకూరు బాల, పోసా భాస్కర్, పల్లా సురేష్, సోమా బాలయ్య, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, చౌటపల్లె లక్ష్మి రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, అమీర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ హరినారాయణపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి యువజన ప్రజాసంఘాల డిమాండ్




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ హరినారాయణపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు గడ్డం నరసింహులు, ఓబులేష్ కత్తి, జగన్, ప్రతాప్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక శ్రీరాముల పేట లోని ప్రెస్ క్లాబ్ నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు బయన్న శీను బెనర్జీ దాసు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు రాచమల్లు ఇచ్చిన మాట నిలుపుకోవాలి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: బిసిలకు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకోవాలని గోపవరం పంచాయతీ వైసీపీ నాయకులు కొండయ్య విమర్శించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గోపవరం పంచాయతీ ఉప సర్పంచి పదవి రెండున్నర సంవత్సరములు ఓసిలకు, రెండున్నర సంవత్సరములు బిసి లకు ఇస్తానని రాచమల్లు మాట ఇచ్చారని గుర్తు చేశారు. తొలి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన తర్వాత తమకు ఉప సర్పంచి పదవి కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ను కలవగా అప్పటి ఉప సర్పంచి రాజీనామా చేయాలంటే అతనికి కొంత మొత్తం చెల్లించాలని తెలపగా, దాదాపు 21 లక్షలు చెల్లించగా, అప్పటి ఉప సర్పంచి రాఘవేంద్రరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఈ నెల 27న తిరిగి గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నికకు నోటిఫికేషన్ వెలువడిందని, తమ కోడలు రమాదేవి ని ఉప సర్పంచి గా కొనసాగించాలని కోరినా రాచమల్లు స్పందించడం లేదని, రాఘవేంద్రరెడ్డి కే ఆయన మొగ్గు చూపుతున్నారని వివరించారు. ఎన్నికల సందర్భంగా 14 మంది వైసీపీ వార్డు మెంబర్స్ ను హైదరాబాద్ క్యాంప్ కు తరలించారని తెలిపారు. తమకు 6 మంది వార్డు మెంబర్స్ మద్దతు వుందని, ఎన్నికలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మద్దతు కోరామని, క్యాంప్ లోని పలువురు వార్డు మెంబర్స్ తమకు మద్దతిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపిటీసి ఓబుళరెడ్డి, మధు, వెంకట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ చెసిన మెగా అభిమానులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పద్మవిభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి మరియు రాష్ట్ర రామ్ చరణ్ యువ శక్తి ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక శివాలయం సెంటర్ లో మజ్జిగ పంపిణీ చేశారు. రామ్ చరణ్ ఆయు ఆరోగ్యాలతో ఆరోగ్యంగాఉండాలని అదేవ దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, షరీఫ్(ట్రైర్లు), మధు చిరు రాయల్, బాబూరావు,చిన్న, మెడికల్ శ్రీను,రాజు, పల్లా రఘు, రాము, బియ్యం కేశవ, ఇమామ్, పాల్గొన్నారు.

# ధర్మ ప్రచారక్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు



చాపాడు మేజర్ న్యూస్ : చాపాడు మండలం సీతారామపురం రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచాక పరిషత్ కడప వారి ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. 29వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని ప్రోగ్రాం అసిస్టెంట్ గోపిబాబు తెలిపారు. 25, 26, 27వ తేదీలలో ధార్మిక ఉపన్యాసాలు, 28వ తేదీ శుక్రవారం కుంకుమ పూజ జరుగుతుందని, ప్రతిరోజు భజనలు ఉంటాయని ఆయన తెలిపారు. మంగళవారం రామాయణం అనే అంశంపై ఉప న్యాసిస్తూ చాపాడు వెంకటసుబ్బారెడ్డి జగతికి ఆదర్శంలో రామాయణము సామాజిక అభ్యున్నతికి ఉపకరించే గ్రంథం రామాయణం అని రామాయణం సార్వకాలికం, సార్వజనీ యం అయిన సందేశ కావ్యమని ఆయన అన్నాడు.రాముడు ఆదర్శ పురుషోత్తముడని, ధర్మ స్వరూపుడు అంటూ రామ తత్వాన్ని వివరించాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో వ్యక్తి మృతి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలోని రామాయపల్లె గ్రామానికి చెందిన మజ్జరీ నాగరాజు (35 సం"లు) ఆరు లైన్ల జాతీయ రహదారి పనుల్లో దురదృష్టవ శాత్తు మరణించడం జరిగింది. వివరాల్లోకి వెళితే బెంగళూరు నుండి విజయవాడకు ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నెల్లూరు జిల్లా సీతారామపురం నారాయణమ్మపేట వద్ద జరుగుతున్న నిర్మాణ పనుల్లో నాగరాజు దినసరి కూలి గా వెళ్లడం జరిగింది. రోడ్డు పని జరుగుతున్న సమయంలో నాగరాజు వెనకనుంచి డోజర్ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అనంతరం నాగ రాజును పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని వారి బంధువులు కోరుచున్నారు.

# ఆదివారం అమ్మవారిశాలలో పంచాంగ శ్రవణం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక అమ్మవారిశాలలో ఈనెల 30వ తేదీ ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం వుంటుందని ఆర్యవైశ్య సభ అధ్యక్ష, కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉగాది పర్వదినం రోజు సాయంత్రం ప్రవచన రత్న బ్రహ్మశ్రీ మల్లాది రామనాథశర్మ చే పంచాంగ శ్రవణం, వర్ధమాన గాయనీ, గాయకులు సాకేత్, వైష్ణవీ చే భక్త సంగీత గానామృతం నిర్వహిస్తున్నామని వివరించారు. కావున భక్తులు, ప్రజలు పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# టిడిపి నేత వీరయ్య మృతదేహానికి నివాళులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్ళపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత వీరయ్య మృతదేహానికి టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం తాళ్ళపల్లె గ్రామానికి చెందిన వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి తాళ్ళపల్లె గ్రామానికి వెళ్లి వీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రతి ఏడాది ఎన్టీఆర్ జయంతి రోజున వీరయ్య అన్నదానం చేసేవాడని గుర్తు చేసుకున్నారు. మృతునికి నివాళులర్పించిన వారిలో టిడిపి నేతలు గంగిరెడ్డి, నామా వేమా కుమార్ ఉన్నారు.